# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 26 మార్చి, 2026 | పేజీలు :08


## సిఎం కప్‌లో కరీంనగర్‌కు తృతీయ స్థానం








# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో డ్రగ్స్ ను నియంత్రించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ తరువాయి 2లో...

# నిబంధనలు గాలికొదిలేసి వృక్షాల నరికివేత..

క్షేత్రస్థాయి విచారణలో నివ్వెరపోయిన ఎంపిడిఒ

గ్రామసభ తీర్మానం ముసుగులో చెట్ల కొల్లగొట్టు..!

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని కంజర్ గ్రామంలో హరితహారంలో భాగంగా నాటిన చెట్లను అక్రమంగా నరికివేసిన ఘటనపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ) అరుణ రాణి బుధవారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు ఆమె స్వయంగా గ్రామాన్ని సందర్శించి బన్సపల్లి, మల్లాపూర్ మార్గాల్లో రోడ్డుకు ఇరువైపులా నరికివేసిన చెట్ల మొద్దలను పరిశీలించారు. గత కొన్ని ఏళ్లుగా అధికారులు వివిధ రకాల చెట్లను నాటి సంరక్షిస్తుండగా,గత పది రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు ఈ చెట్లను అడుగు భాగం నుండి నరికివేసి, లారీ (ఎపీ23వీ 6904) ద్వారా సుమారు 34 ట్రిప్పులు మొద్దులను ఆక్రమంగా తరలించి విక్రయించినట్లు గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చెట్లను నరికి లారీలో తరలిస్తున్న సమయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది (ఎంపిడబ్ల్యూ) అక్కడే ఉన్నారని, అధికారుల అనుమతి లేకుండానే ఈ తంతు జరిగిందని గ్రామ మాజీ సర్పంచులు కె.వినోద్ కుమార్, జి.మధూకర్, వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నరికివేతపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పోలీసు శాఖ ద్వారా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనపై కంజర్ గ్రామ సర్పంచ్ చందును వివరణ కోరగా, బన్సపల్లి, మల్లాపూర్ నుండి గ్రామానికి వచ్చిపోయే వాహనాలకు, ఆర్టీసీ బస్సులకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తరువాయి 2లో...




## సైబర్ నేరగాళ్ల పంజా..

ఎడపల్లి మండలంలో ఇద్దరు వ్యక్తులకు భారీగా నగదు టోకరా

## తాగునీటి సరఫరా పనులు పూర్తి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి




## తమ్ముడు జైలుకు వెళ్లాడని అన్న ఆత్మహత్య




కుర్నాపల్లిలో విషాదం

## నిబంధనలు గాలికొదిలేసి వృక్షాల నరికివేత..

(మొదటిపేజీ తరువాయి)

కానుగ, ఇతర చెట్ల కొమ్మలు అడ్డుగా రావడంతో ప్రయాణం ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చెట్ల కొమ్మలను తొలగించాలని గ్రామసభలో తీర్మానం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చెట్ల కొమ్మలు కట్ చేసినందుకు బదులుగా, ఆ చెట్ల మొద్దలను వారే తీసుకోవాలని చెప్పామని, అందుకే వారు ఆ మొద్దులను లారీలో తీసుకెళ్లడం జరిగిందని ఆయన వివరించారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్

**ప్రజాపక్షం/చందుర్తి :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ గమ్య స్థానాలు సురక్షితంగా చేరుకోవాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా చందుర్తి మండల కేంద్రం లోని బస్టాండు ఆవరణలో బుధవారం వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని దాని వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోల స్నేహకు శివంగి ఉత్తమ ఆత్మీయ పురస్కారం




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామానికి చెందిన కోల స్నేహకు పీపుల్స్ మీడియా పాయింట్ శివంగి ఆత్మీయ పురస్కారం, ఉత్తమ జానపద రచయిత, గాయనికిగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఉత్తమ ఆత్మీయ పురస్కారం అందుకుంది. వివరాల్లోకి వెళితే చిన్నప్పటినుండి పాటలంటే ప్రాణంగా ముందడుగు వేసి వందకు పైగా పాటలు రాసి పాడి జానపద గేయాలతో కోల స్నేహ రాణిస్తూ వస్తుంది. అల్లిబిల్లి సోకులాడి సిట్టమ్మి పాటతో ప్రజల మనసులు గెలుచుకొని తల్లితండ్రులు విజయ మల్లేశం, భర్త వినయ్ కుమార్, అత్త మామలు, తన సోదరుడు ఇప్పోద్ శేఖర్ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీపుల్స్ మీడియా పాయింట్ శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత, గాయనిగా రవీంద్ర భారతి హైదరాబాదులో అందుకుంది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారిగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇళ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్దిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ ఎందుకు పురోగతి సాధించడం లేదని నిలదీశారు. నెల రోజుల తర్వాత మళ్లీ తాను సమీక్ష చేస్తానని, తప్పనిసరిగా పురోగతి కనిపించాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణాలకు ఆటంకాలు తలెత్తకుండా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఆర్థిక ఇబ్బందులున్న వారికి ఐకెపి, మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేశామని కలెక్టర్ గుర్తు చేశారు. అయినా కూడా నిర్మాణాలను చేపట్టకపోవటం ఏమిటని ప్రశ్నించారు. నిర్ణీత గడువు దాటినా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల పేర్లను సైతం రద్దు చేసి కొత్త వారికి కేటాయించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎవరైనా అవినీతికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులున్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. సమీక్షా సమావేశంలో జడ్పీ సీఈఓ సాయగౌడ్, హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ గంగాధర్, ఈఈ నివర్తి, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు.

# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

(మొదటిపేజీ తరువాయి)

కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. 14416 ఆన్లైన్ ద్వారా 24/7 టెలీ మానస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్‌లో కరీంనగర్‌కు తృతీయ స్థానం

44 విభాగాల్లో 55 మెడల్స్

అభినందించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్ :** సీఎం కప్2025 పోటీల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. సుమారు 44 విభాగాల్లో 55 మెడల్స్ సాధించిన కరీంనగర్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అభినందించారు. సీఎం కప్ లో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటినందుకు 79.4 పాయింట్లతో కరీంనగర్ జిల్లా మూడో స్థానాన్ని సొంతం చేసుకుంది. హైదరాబాదులో మంగళవారం నిర్వహించిన సీఎం కప్ విజేతల ఎంపిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా జిల్లా క్రీడాకారులు కప్ అందుకున్నారు.

విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, కోచ్‌లు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన కోచ్ లను, కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల సిబ్బందిని, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్ధన్ రెడ్డి, సభ్యులు రమేష్ రెడ్డి, యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిధారెడ్డి, కోచ్ లు పవన్, శ్రీకాంత్, సంపత్, విక్రం, సాయి, ఇందిరా, కిష్టయ్య రామకృష్ణ, వికాస్, శ్యాం పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా పనులు పూర్తి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తాగునీటి సరఫరా సజావుగా జరిగేందుకు జిల్లాలో చేపట్టిన పలు పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాగునీటి సరఫరా సంబంధించి అవసరమైన మరమ్మత్తులు, ఇతర పనులు చేసేందుకు 4 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్ సరఫరా, ఇంట్రాలో ఎక్కడా ఎటువంటి సమస్యలు రావద్దని అన్నారు.ఇంట్రా నీటి సరఫరా సంబంధించి చాలా గ్రామాలలో చిన్నచిన్న పనులు మంజూరు చేసి చాలా రోజులు జరిగినప్పటికీ ఆశించిన స్థాయిలో పురోగతి రాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి కాలంలో చివరి ఇంటి వరకు త్రాగు నీరు సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో చేపట్టిన త్రాగునీటి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగు నీరు పనుల కోసం అదనపు పైప్ లైన్ వేసిన తర్వాత గ్రామాలలో సిసి రోడ్ల మళ్ళీ వేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులలో 50% వరకు త్రాగునీటి సరఫరా కోసం ఖర్చు చేయవచ్చని, అందుబాటులో ఉన్న నిధులతో హ్యాండ్‌పంప్స్, పంప్‌సెట్, ఓ.హెచ్.ఎస్.ఆర్. మరమ్మత్తులు ఇతర పనులు 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో చేపట్టే తాగునీటి పనులలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ మనం చేసే పని ప్రజలకు తెలిసేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభ కార్యక్రమానికి మిషన్ భగీరథ నుంచి ఏఈ హాజరు కావాలని, త్రాగునీటి సరఫరాపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఏప్రిల్ 15 లోపు తెలంగాణ పరిష్కరించాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వీర బ్రహ్మయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత డ్రైవింగ్ అలవరచుకోవాలి

పెద్దపల్లి డిసిపి బి.రామ్‌రెడ్డి

**ప్రజాపక్షం/రామగుండం :** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, సురక్షిత డ్రైవింగ్ అలవరచుకోవాలని పెద్దపల్లి డిసిపి బి.రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం అరైవ్ అలైవ్ ఫేజ్ 3 కార్యక్రమంలో భాగంగా రామగుండం రైల్వేస్టేషన్ వద్ద ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేదు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకూడదన్నారు. వేగ పరిమితులను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్‌కుమార్, రామగుండం ఎస్.ఐ. సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిఖని 'హైకింగ్' ఆహార పదార్థాల్లో బొద్దింకలు!



రెస్టారెంట్‌పై అధికారుల ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్‌పై పెద్దపల్లి జిల్లా ఆహార భద్రతా అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. వంట గది, చుట్టూ పరిసరాలు అత్యంత అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. 35 కిలోల గోధుమ పిండి, 10 కిలోల మైదాపిండిలో బొద్దింకలు గుర్తించామని అక్కడికక్కడే వాటిని పారవేయించినట్లు తెలిపారు. నిల్వ ఉంచిన మాంసం, గడువు ముగిసిన పెరుగు, తందూరి చికెన్, పచ్చి చికెన్ లీవర్‌ను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు తెలిపారు. కట్ చేసి బహిరంగంగా నిల్వ ఉంచిన సలాడ్లను పారవేశామనారు. ఆహార తయారీలో ఉపయోగిస్తున్న సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను గుర్తించి వాటి ని తొలగించామని తెలిపారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, లైసెన్సింగ్ నిబంధనల ఉల్లంఘనపై రెస్టారెంట్ యాజమానులపై అడ్జుడికేషన్ కేసు నమోదు చేయనున్నట్లు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అరవింద్‌రెడ్డి తెలిపారు.

## అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వార్డు కౌన్సిలర్ తూము మధు

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ తూము మధు ప్రజలను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శిశు సంక్షేమ అభినయ కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. 14వ వార్డులోని అంగన్వాడీ బడి లో పిల్లల వారోత్సవాల సందర్భంగా ప్రతి నెల గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం, చిన్న పిల్లలకూ అన్న ప్రాసన చేశారు. పుట్టిన ప్రతి శిశు రెండు సంవత్సరాలు ప్రతి రోజు 16 కోడిగుడ్ల తో పాటు పౌష్టికాహారం అందజేస్తున్నారు. 14 వార్డులో 95 మంది పిల్లలు ఉన్నట్లు అంగన్వాడి ఇంచార్జ్ తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని చెప్పడం జరిగింది. వార్డు అధికారి పరుశురాం, అంగన్వాడీ టీచర్ శారదా, మహిళలు గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.



## వదంతులను నమ్మకండి

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**ప్రజాపక్షం/కరీంనగర్ :** పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ వస్తున్న వార్తలపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ స్పందించారు. ఈ మేరకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడినంత పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంధన సరఫరా వ్యవస్థ ఎప్పటిలాగే సక్రమంగా కొనసాగుతోంది. ఎక్కడా ఎటువంటి కొరత లేదు. సోషల్ మీడియాలో లేదా ఇతర మార్గాల్లో వచ్చే తప్పుడు సమాచారాన్ని, పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. అత్యవసర పరిస్థితులు ఏవీ లేవు, కావున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం/రామగిరి :** కమాన్పూర్ రామగిరి మండలాలకు చెందిన గాండ్ల మోహన్, తోట చంద్రయ్యలకు ఇటీవల ప్రకటించిన జిల్లా కార్యవర్గంలో చోటు లభించినందున హైదరాబాదులో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు క్రమశిక్షణతో పని చేయాలని అంకితభావంతో పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని రాబోవు ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన అన్నారు.

## సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ స్టాక్

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ స్టాక్ ఉందని, ప్రజలు అనవసర భయాందోళనకు గురికావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పెట్రోల్, డిజిల్ స్టాక్ పట్ల కొంతమంది అనవసరపు ప్రచారాలు చేయడం వల్ల ప్రజలలో కొంత భయాందోళన ఉందని, మన జిల్లా పరిధిలో పెట్రోల్ డీజిల్ కు ఎటువంటి కొరత లేదని, ప్రతి పెట్రోల్ బంకు దగ్గర అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న పెట్రోల్ డీజిల్ స్టాక్‌పై ఎప్పటికప్పుడు సంబంధిత ఐఓసిఎల్, బిపిసిఎల్ , హెచ్‌పిసిఎల్ ఏజెన్సీలతో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎవరు అనవసరపు భయాందోళనలకు గురికావద్దని, ప్రజలు భయాందోళనతో అధికంగా పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడం వల్ల పెట్రోల్ బంకుల వద్ద స్టాకు త్వరగా ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలు సమృద్ధిగా పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## నిరుద్యోగ యువత జాబ్‌మేళాను వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్‌లో జరుగుతున్న జాబ్ మేళాను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అనేక నైపుణ్యం కోర్సులలో శిక్షణ అందిస్తూ వెంటనే మంచి ఎంఎన్‌సి కంపెనీలలో ఉపాధి లభించేలా కూడా చర్యలు చేపట్టామని అన్నారు. టాస్క్ సెంటర్లో రిజిస్టర్ అయిన నిరుద్యోగులకు తప్పనిసరిగా ఉపాధి అందే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.జాబ్ మేళా కార్యక్రమాలను టాస్క్ సెంటర్లో రెగ్యులర్ గా నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు వివిధ కంపెనీల ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందులో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జాబ్ మేళా వంటి కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట టాస్క్ సెంటర్ కౌసల్య, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



ఎఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అర్ధరాత్రి అక్రమ అరెస్టులు ప్రజాస్వామికమని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడికి ఏఐఎస్ఎఫ్ బుధవారం పిలుపునివ్వగా ముందస్తుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులను ఇల్లంతకుంట పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 28 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదని ఎద్దేవ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. బెస్ట్ అవలేబుల్ బకాయిలు లేవు. సంక్షేమ హాస్టల్ల డైట్, కాస్మోటిక్ చార్జీలు ఆరు నెలలకు ఒకసారి వస్తే విద్యార్థులు చదివేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ప్రకటన తప్ప పనిలేదనీ సమస్యల వలయంలో శిధిలావస్థలో ఉంటూ అద్దె భవనాలలో నడుస్తున్న, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు దిక్కే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం చేయటన్నారు. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని లేని యడల విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, బండారి చందు గౌడ్, దొమ్మరి శ్రీహరి అరెస్టు చేసిన వారిలో ఉన్నారు.

## భవితకేంద్రం సేవలు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలో భవిత కేంద్రాన్ని రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు, భవిత కేంద్రాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. బుధవారం కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఎంతమంది దివ్యాంగులు ఉన్నారో, ఏయేని సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు. దివ్యాంగ విద్యార్థులు ప్రతిబుధ, గురువారం ఐఇఆర్పీ, ఫిజియోథెరఫిస్టు సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.అనంతరం మండల సమాఖ్యభవనాన్ని పరిశీలించి ఎందరు సభ్యులు ఉన్నారని స్వయం ఉపాధి సంఘాల ఆర్థిక కార్యకలాపాలపై ఆరాతీశారు. జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో బొప్పాపూర్ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సబేరబేగం, జిల్లా విద్యాధాకారి జగన్‌మోహన్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో గుండోజు సత్తయ్య, ఎంఇవో కృష్ణహరి, వెంట ప్రజా ప్రతినిధులు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దొమ్మాట నర్సయ్య, లక్ష్మారెడ్డి ఉన్నారు.

**ఎల్లారెడ్డిపేట, గుండారం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాలు...**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజన్నసిరిసిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఫైలట్ గ్రామమైన గుండారం గ్రామాలలో సిద్దాల అఖిల, కంకణాల శ్రీలత, మమత, సునిత, లబ్ధిదారులతో కలిసి పండుగ వాతవరణంలో ప్రారంభించారు. వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

**పిల్లర్ రూపింగ్‌తో ఖర్చు ఆదా..**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆదేశాల మేరకు 10 శాఖల సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు పిల్లర్ రూపింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని అభినందించారు. నిర్మాణానికి నాలుగువిడతలో ఐదులక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 777 ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏంఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, హౌసింగ్ పిడి వెంకటమాదవరావు, డీఇ సాజిద్, మండల ప్రత్యేకాధికారి అఫ్జల్‌బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సత్తయ్య, మండల పంచాయితీ అధికారి జోగంరాజు సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## భద్రత నియమాలు పాటించాలి

### ఏఎస్ఐ సుధాకర్

**ప్రజాపక్షం/ముత్తారం :** రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఏఎస్ఐ సుధాకర్ అన్నారు. బుధవారం రామగుండం కమిషనరేట్ సిపి ఆదేశాల మేరకుపెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద ఎస్సై రవికుమార్ ఆదేశంతో ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా చేపట్టిన ప్రత్యేక ఉద్యమమే "అరైవ్ అలైవ్ – 2026" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భార్గవ్, కానిస్టేబుల్ అశోక్, వెంకటరెడ్డి తదితరులున్నారు.



## గ్రామ సమస్యలు పరిష్కరించండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జనగామ గ్రామం (6వ డివిజన్) పరిధిలో నెలకొన్న పలు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, బుధవారం జరిగిన మున్సిపల్ సాధారణ బడ్జెట్ సమావేశం సందర్భంగా మేయర్ మహంకాళి స్వామికి, ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీకి 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని అన్ని వాడల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలనీ ,ప్రస్తుతం ఉన్న ఓపెన్ డ్రైనేజీలను ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి క్లీన్ చేయించాలి. అలాగే డ్రైనేజీ వ్యవస్థకు లింక్‌గా సెప్టిక్ ట్యాంకులు నిర్మించాలనీ, జనగామ కమాన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలనీ ,కొత్త విద్యుత్ స్తంభాలు వేయడంతో పాటు, పాత స్తంభాలకు వైర్ కనెక్షన్లు ఇచ్చి లైట్లు అమర్చాలనీ, గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ మరియు శివాలయం, హనుమాన్, పోచమ్మ, కామాక్షి, పెద్దమ్మ, ఎల్లమ్మ దేవాలయాలు, గ్రంధాలయానికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలనీ, మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా మహిళా సమాఖ్య భవనం నిర్మించాలనీ, చెరువు కట్ట వెడల్పు చేసి లైట్లు ఏర్పాటు చేయాలి. సర్కార్ బావులను పునరుద్ధరించాలనీ, ఎల్లమ్మ గుడి మరియు ధోబీఘాట్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మన్న, డివిజన్ బిఆర్ఎస్ నాయకులు జనగామ మహేందర్, ఆర్‌కె నేత, ఆరెల్ల రవి తేజ, జనగామ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ3 ఏరియాలో ఎఐటియుసి గేట్ మీటింగ్



**ప్రజాపక్షం/రామగిరి :** అర్జీ3 ఏరియా లో ఓసిపి1, ఓసిపి2, ఏఎల్పి మైన్ ల పైన జరిగిన గేటు మీటింగ్ లో ముఖ్యఅతిథిదూలగా హాజరైన మాట్లాడిన ఏఐటియూసి శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ,జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ ,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు ముస్కె. సమ్మయ్య కందికట్ల వీరభద్ర హాజరై మాట్లాడుతూ మెడికల్ బోర్డులో పాత విధానంలోనే నిర్వహించాలి స్ట్రక్చర్ కమిటీ నిర్ణయాలను వెంటనే అమలు చేయాలి విజిలెన్స్ కేసులను త్వరగా విచారించాలి సొంతింటి పథకం అమలు చేయాలి పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ సమస్యలను పరిష్కరించాలి డిస్మిస్ అయిన కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలి మెడికల్ ఫిట్ అయిన 300 మందికి త్వరగా పోస్టింగ్ ఇవ్వాలి, క్లర్క్ పోస్టులకు వెంటనే పరీక్ష నిర్వహించాలి. సింగరేణికి రావలసిన రాష్ట్ర ప్రభుత్వ బాకాయిలు 51 వేలకోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలి. ఇలా మరెన్నో అంశాలపై మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్జీ 3బ్రాంచ్ కమిటీ, ఓసిపి 1 ఓసిపి 2 ఏఎల్పి మైన్ లఅన్ని గనుల పిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు,జియం కమిటీ సభ్యులు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, సేఫ్టీ వర్క్ కమిటీ మెంబర్స్,తదితర ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేషనపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను బుధవారం మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, చొప్పరి సదానందం, సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెగడ తిరుమలకుమార్, ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య, వార్డు సభ్యులు గూట్ల శంకర్, గూట్ల ఓంకార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థికి సన్మానం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కుస్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాల్లో సీటు సాధించిన కొండూరు సుశాంత్‌ను గ్రామ సర్పంచ్ జెల్లా రాజు బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి గురుకులంలో మెరుగైన ఉత్తీర్ణత పొంది సీటు సాధించడం అభినందనీయమని సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్లా రాజు, సందీప్, గంగారెడ్డి ,నర్సారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్‌లో ప్రతిభ



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జమ్మూ కాశ్మీర్‌లో ఇటీవల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించింది. తెలంగాణ రాష్ట్రం తరపున జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న రిజర్వు సబ్ ఇన్స్‌ఫెక్టర్ రమేష్ ఖోఖో పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అశోక్ కుమార్‌ను పతకం సాధించిన రమేష్ మర్యాద పూర్వకంగా కలిసారు. రమేష్‌ను ఎస్పీ అభినందించి శాలువాతో సన్మానించి పతకంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో తెలంగాణ పోలీస్ తరపున జగిత్యాల పోలీస్ ఉద్యోగి పాల్గొని విజయాన్ని సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్‌పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బేలర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండల ట్రాక్టర్ బేలర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం సభ్యులు సమావేశమైన అనంతరం అధ్యక్షుడిగా గొల్లపెల్లి ఆనంద్, ఉపాధ్యక్షులుగా బుర్ర రాజు కుమార్, రాకేష్, క్యాషియర్‌గా అనిల్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి, చందు, కార్యవర్గ సభ్యులుగా మధు, నరేష, అనిల్, హరీష్, అభిరామ్, రాజు తదితరులున్నారు.

## అయ్యప్ప సేవలో మాజీ మంత్రి

**ప్రజాపక్షం/జగిత్యాల :** కేరళలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన అయ్యప్ప స్వామి సన్నిధిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంబా నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.

# కేంద్ర, రాష్ట్ర పెన్షనర్లకు ఈ చట్టం పెనుభూతం



**ప్రజాపక్షం/కోరుట్ల :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు చట్టంగా మారడం లక్షలాది మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెనుభూతంలా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు విమర్శించారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆర్డిఒకు సంఘ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం పెన్షనర్లకు ముప్పు వాటిల్లే గొడ్డలి పెట్టు లాంటి చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించడం శోచనీయమని వారు పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీ కంటే ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపుదల లేకపోవడం, కరువు భత్యాన్ని కూడా నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు.కేవలం వారు రిటైర్డ్ అయిన రోజున ఉన్న పెన్షన్ ను మాత్రమే చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించడం పెన్షనర్ల అస్తిత్వానికే ముప్పు అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞాపన పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రకాష్,అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య, సంఘ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్‌డమ్‌లో ప్రయోగాత్మకంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/రాయికల్ :** స్థానిక విజ్‌డమ్ హై స్కూల్ లో బుధవారం రోజు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ను ప్రయోగాత్మకంగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణితం, సైన్స్, సోషల్, ఇంగ్లీష్,సబ్జెక్ట్ లకు సంబంధించిన వివిధ రకాల ప్రయోగాలు మరియు కళాకృతులు తయారు చేసి ప్రదర్శించారు. 202526 విద్యా సంవత్సరం లో వారు నేర్చుకున్న విషయ పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు.కార్యక్రమానికి వందల సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను చూసి అబ్బురపోయారు. విద్యార్థులు బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష అందరిని ఆకట్టుకుంది.తల్లిదండ్రులు వారి పిల్లలలో దాగిఉన్న సృజనాత్మకతను చూసి ఆనందించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లలకు కేవలం పుస్తకాలలో ఉన్న చదువే కాకుండా , వారు సంవత్సర కాలంలో నేర్చుకున్న పరిజ్ఞానాన్ని, ప్రయోగాత్మకంగా, అర్థవంతంగా ప్రదర్శించడం లోనే వారి యొక్క విషయ నైపుణ్యత స్పష్టమవుతుందని సంతోషం వ్యక్తం చేసారు.పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడం, మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, రాయికల్ మండల చరిత్ర లో మొట్టమొదటి



సారిగా లీడ్ పినాకిల్ ప్లస్ ద్వారా ప్రతి క్లాసులో టీవీ ప్రతి టీచర్ కు ట్యాబ్ ద్వారా డిజిటల్ విద్యాబోధన అందిస్తూ రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ అని,మారుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పడే విధంగా తయారు చేస్తున్నామని, చిన్నతనం నుండే డిజిటల్ సాంకేతికత ను బోధిస్తూ వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ అకాడమిక్ అడ్వైజర్లు సుష్మేంద్ర, , ఐశ్వర్య, లీడ్ ఐఐటి ఫౌండేషన్ సౌత్ అకాడమిక్ ఎక్సలెన్స్ మేనేజర్ రిజ్వాన్ మాట్లాడుతూ లీడ్ పినాకిల్, మరియు ఐఐటీ యొక్క ప్రాముఖ్యత ను వివరించారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ నివేదిత రెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే బంగారు భవిష్యత్తు సాధ్యం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** విద్యార్థులు మద్యపానం మాదక ద్రవ్యాల పట్ల దూరంగా ఉండి బాగా చదివి విద్యార్థి దశ నుండే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మల్లాపూర్ ఎస్సై అనిల్ అన్నారు. ఈ ఈ సందర్భంగా వివి రావు పేట జెడ్ పిహెచ్ఎస్ హైస్కూల్‌లో వెంకట్రావుపేట సర్పంచ్ కనుమూల వెంకటేష్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్ఐ అనిల్ బుధవారం ప్రారంభించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో విద్యార్థుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘ ఉంచేందుకు ఎంతో ఉపయోగపడతాయని, మెరుగైన సమాజం కోసం సాంకేతికను ఉపయోగించడం అభినందనీయమన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మద్యపానం, మాదకద్రవ్యాల వాడకంతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో వెంకట్రావుపేట సర్పంచ్ కనుమూల వెంకటేష్, వేంపల్లి సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్, ఎస్ఎంసి చైర్మన్ జరిన, ప్రధానోపాధ్యాయుడు దత్తాత్రి, ఉప సర్పంచులు తోట గంగారెడ్డి రోడ్డ హారిక రాజు, మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్, వార్డు సభ్యులు మల్లేష్, రాములు, అంకుశం , తదితరులున్నారు.

# విద్యార్థులకు సైన్స్ టాలెంట్ పరీక్షల్లో గోల్డ్ మెడల్స్

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** యూనిఫైడ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించన నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (2025–26) జనవరి నెలలో నిర్వహించబడింది. ఈ పరీక్షలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఫస్ట్ క్లాస్‌కు చెందిన టి. అభ్యన్ సాయి రాష్ట్ర స్థాయిలో 27వ ర్యాంక్ సాధించి గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ అందుకున్నారు. అలాగే మనిశ్వర్ సాయి రాష్ట్ర స్థాయిలో 28వ ర్యాంక్ సాధించి గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ పొందారు. జి. ఆద్యశ్రీ, ఏ. సాయి నిహాల్, బి. జశ్వంత్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి జశ్వంత్ మాట్లాడుతూ, ఇటువంటి పరీక్షలు నిర్వహించడం ఎంతో ఆనందకరమని, ఇవి తమలో విజ్ఞానాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో



విజ్ఞానం పెంపొందించేందుకు ఒలింపియాడ్స్ మరియు నేషనల్ లెవెల్ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇటువంటి పరీక్షల ద్వారా విద్యార్థులు విశ్లేషణాత్మకంగా ఆలోచించడం నేర్చుకొని ప్రతిభావంతులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.గోఈ సందర్భంగా చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ , కరెస్పాండెంట్ రజినీ దేవీ , ప్రిన్సిపాల్ విజయ్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల ఈ విజయాలతో గాయత్రి విద్యా నికేతన్ మరోసారి తన విద్యా ప్రతిభను చాటుకుంది.

## భూగర్భ జలాల సంరక్షణపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామంలో బుధవారం రోజున ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా భూగర్భ జల శాఖ,వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతు వేదికలో భూగర్భ జలాల సంరక్షణపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి సంగ్రహణ, నీటి వినియోగంలో జాగ్రత్తలపై అధికారులు రైతులకు వివరించారు. భూగర్భ జలాల స్థాయి క్షీణించకుండా ఉండేందుకు సమిష్టి కృషి అవసరమని తెలిపారు.జిల్లా భూగర్భ జలాధికారి శ్రీ అలువాల శ్రీకాంత్ మాట్లాడుతూ, టీజీవాల్టా చట్టం ప్రకారం బోరు బావుల త్రవ్వకానికి ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, పొలాల్లో ఫార్మ్‌పాండ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, పంచాయతీ సిబ్బంది, జియాలజిస్టులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్‌లో ఎన్‌సిసి శిబిరం



**ప్రజాపక్షం/కొత్తపలి :** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్‌లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎన్‌సిసి శిబిరంలో శిక్షణ పొందుతున్న కెడెట్లతో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి. నరేందర్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విధ్యార్థికి నైతిక విలువల పట్ల కనీస అవగాహనతో పాటు వాటిని అమలుపరిచే విధానాలను తెలుసుకోవాలన్నారు. విధేయతతో ప్రవర్తించాలని, ఏకాగ్రతతో పనులను చేపట్టాలన్నారు. తోటివారితో ప్రేమ ఆప్యాయతలతో మెదలాలని, ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఎన్‌సిసి కెడెట్లకు ప్రత్యేకత ఉందన్నారు. సుమారు 150 మంది విధ్యార్థులకు శిక్షణతో పాటు భోజన వసతిని కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్‌సిసి అధికారులు సైతం చక్కటి వసతులను కల్పించిన నరేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు సిద్దిపేట, కరీంనగర్, సిరిసిల్ల పాఠశాలల నుంచి విచ్చేసిన కేడెట్లకు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ముందస్తు శ్రీరామనవమి

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి హాజరై శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి మాట్లాడారు. శ్రీరాముడిని కొలిచిన వారికి కష్టాలు తొలగిపోతాయని, విజయాలు కలుగుతాయని తెలిపారు. శ్రీరాముని గురించి తెలిపే రామాయణ గ్రంథాన్ని పఠించినట్లయితే ఉజ్వలమైన భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీరామ చరిత్రను లవకుశల వేషధారణలో విధ్యార్థులు చక్కగా వర్ణించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఈనెల 31వ తేదీన మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలని బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ నాయకులు అన్నారు. ఈ మేరకు వేంపల్లి హనుమాన్ యాత్రకు రూపొందించిన కరపత్రాలను హిందూ బాంధవులకు పంపిణీ చేసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ ఉపసర్పంచ్ హారిక రాజు, ప్రసాద్ హనుమాన్ దీక్ష స్వాములు బజరంగ్ దళ్ నాయకులు జయపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం

ప్రజాపక్షం/తలమడుగు : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు మభ్యపెడుతొందని బీఆర్ఎస్ తలమడుగు మండల కన్వీనర్ తోట వెంకటేష్ విమర్శించారు. బుధవారం సుంకిడి గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రైతుబంధు నిధులు విడుదల చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. వెంటనే రైతుబంధును సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, అభిరామ్‌రెడ్డి, సర్పంచ్ చంటి, అశోక్, మహేష్, రవికాంత్ , రాజేశ్వర్ రులు పాల్గొన్నారు.

## నాసిరకం పనులపై సర్పంచ్ ఆగ్రహం



ప్రజాపక్షం/తిర్యాణి : మండలంలోని భీంజిగూడ కోలం గూడాలో పిఎం జన్మన్ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్ల పను ల్లో నాణ్యత లోపించడంపై గ్రామ సర్పంచ్ దేవింద్ర భాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల ఫిర్యాదు మేరకు బుధవారం ఆయన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గోడల నిర్మాణం బలహీనంగా ఉండటం, సిమెం ట్ సరైన మోతాదులో వాడకపోవడాన్ని గమనించిన సర్పం చ్ గుత్తేదారులను హెచ్చరించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను వృథా చేస్తూ నాసిరక పనులు చేస్తే సహించబోమని, అవసరమైతే పనులను నిలిపివేస్తామని స్పష్టం చే శారు. గ్రామంలోని అంగన్వాడీ భవన నిర్మాణ పనులపైనా సర్పంచ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత లేకుం డా పనులు కొనసాగితే వెంటనే ఆపివేయాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామ అభివృద్ధిలో ఎలాంటి రాజీ పడబోమని, భద్రత దృష్ట్యా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగర్‌గూడలో గ్రామసభ నిర్వహణ



ప్రజాపక్షం/పెంచికలపేట్ : పెంచికలపేట్ మండలంలోని ఆగర్ గూడ గ్రామంలో బుధవారం సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని అభివృద్ధి పనులు, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నామని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో రహదారుల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై చెత్త వేయవద్దని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/పెంచికలపేట్ : పెంచికలపేట్ మండలంలోని కొండపల్లి గ్రామం గొల్లవాడలో సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం గ్రామ సర్పంచ్ రుక్మబాయి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొంతకాలంగా వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారి గుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి, నాయకులు గణపతి, పురుషోత్తం, పరదేశి, అశోక్, నారాయణ, తిరుపతి పాల్గొన్నారు.

## మంగి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : కొమురం భీం జిల్లా తిర్యాని మండలంలోని మంగి గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు ప్రతినిధులు బుధవారం ఆసిఫాబాద్‌లోని డిసిసి కార్యాలయంలో డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణకు వినతిపత్రం అందజేశారు. మారుమూల ప్రాంతమైన మంగిలో రోడ్డు సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహాలు కేటాయించాలని, గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విన్నవించారు. గ్రామస్తుల విన్నపంపై స్పందించిన ఆత్రం సుగుణ మాట్లాడుతూ త్వరలోనే మంగి గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్, గ్రామ పటేల్, ఆడబిమ్ రావు, కొమరం లచ్చు, బీము, రాజు, మడావి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శానిటేషన్ కోసం ఆటోలు మంజూరు చేయాలి



ప్రజాపక్షం/జన్నారం : జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పంచాయతీ శానిటేషన్ నిర్వహణకు రెండు ఆటోలు మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంఎల్ఎ వెడ్మా బొజ్జు పటేల్ ఇచ్చిన లేఖతో కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ గ్రామంలో శుభ్రత పనులు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆటోల అవసరముందని వివరించారు. ఈ కార్యక్రమంలో పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఇ౩. రాహుల్ పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హక్కుల కోసం పోరాటం



ప్రజాపక్షం/మందమర్రి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి స్వాతంత్ర్య సమరయోధులతో సమాన హక్కులు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ కోలుగూరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మందమర్రి సింగరేణి హై స్కూల్ మైదానంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జీవితాలను అంకితం చేసిన వారి త్యాగాలను విస్మరించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. ఉపాధి కోసం పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ప్రత్యేక రిజర్వేషన్లు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వేముగంటి రవీందర్, పల్లె నరసింహులు, పోలు కుమారు, ఎండి ఖలీం, మడిపల్లి వెంకటేశం గౌడ్, నామని ముత్తయ్య, బత్తుల సరిత, కొండిల్ల శ్రీనివాసు, ఎండి పాషా, కే సారంగం, కలిగిరి కనకరాజులు పాల్గొన్నారు.

## వాలిడేషన్ యాక్ట్‌కు వ్యతిరేకంగా పెన్షనర్ల నిరసన

ప్రజాపక్షం/జన్నారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాలిడేషన్ యాక్ట్ పెన్షనర్ల అస్తిత్వానికి ముప్పుగా మారిందని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా బుధవారం జన్నారంలో రిటైర్డ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల్లో భాగంగా తెచ్చిన యాక్ట్ వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ యాక్ట్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రికి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూకటి కారు బుచ్చయ్య, మండల కార్యదర్శి యాద పుల్లయ్య, జన్నారం మండల యూనిట్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రాలు అందజేత


ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో నిర్వహించనున్న 47వ బ్రహ్మోత్సవాల ఆహ్వాన కరపత్రాలను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రాజ గౌడ్‌లకు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోయిన్‌పెల్లి ప్రశాంత్ రావు, ఆలయ కమిటి చైర్మన్ గౌరిశెట్టి హరీష్, సభ్యులు కృష్ణ స్వామి, ధర్మేందర్, వెంకటేష్, సాయి తదితరులు ఉన్నారు.

## నేడు తాటిపెల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కోత

ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపెల్లి 33/11 కెవి ఉప కేంద్రంలో అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ పనులు జరుగుతున్నందున గురువారం విద్యుత్ సరఫరా ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 03.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్కో ఏ ఈ దయానంద్ తెలిపారు. దీని వలన తాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తాటిపల్లి, లంబాడిపల్లి, మల్యాల చింతల్ పరిధిలో గ్రామాల గృహ వినియోగదారులకు వ్యవసాయబావులకు, విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందనీ, ఎఇ వివరించారు. కావున వినియోగదారులు , రైతులు సహకరించాలని ఏ ఈ కోరారు.

## వేధింపులు ఎదురైతే వెంటనే సమాచారం ఇవ్వాలి

ఎఎస్ఐ సునీత



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : బాలికలు, మహిళలు తమపై ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే షీ టీంకు సమాచారం అందించాలని కాగజ్ నగర్ షీ టీం ఇన్చార్జి, భరోసా సెంటర్ ఇన్చార్జి ఎఎస్ఐ సునీత సూచించారు. జిల్లా ఎస్పి నితిక పంత్, ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ ఆదేశాల మేరకు బుధవారం కాగజ్ నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్తు సెకండరీ హై స్కూల్ లో మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో యాక్ట్ ల గురించి వివరించారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, ఆపద సమయంలో స్పందించే తీరు, డయల్ 112 వినియోగం, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని సునీత పేర్కొన్నారు. సమస్యలు ఎదురైతే కాగజనగర్ షీ టీం నంబర్ 87126 70565 కు లేదా భరోసా నంబర్ 8712670561 కు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రోజా రమణి, ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు శ్రీనివాస్, సునీత, భరోసా సభ్యులు శైలజ అడ్వొకేట్ పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

ప్రజాపక్షం/తిర్యాణి : మండలంలోని మోరిగూడ గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా బుధవారం ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 212 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. పశువుల్లో వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ టీకాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్. సాగర్ మాట్లాడుతూ పశువులకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే సమీప పశువైద్యశాలను సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ టీకా కార్యక్రమంలో మోరిగూడ గ్రామ సర్పంచ్ జుగునాక్ జంగు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది సురేష్, మనోహర్, రాకేష్, సంతోష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ పాత్ర కీలకం

ఏసిపి కిరణ్ కుమార్



**ప్రజాపక్షం/మందమర్రి :** జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. మందమర్రి పట్టణంలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్‌హెచ్ఎఐ పెట్రోలింగ్ బృందాలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ విధి నిర్వహణలో అప్రమత్తత, వేగవంతమైన స్పందనతో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులపై నిలిచిపోయిన వాహనాలను వెంటనే పక్కకు తరలించాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఏసిపి ఆదేశించారు. వేగ పరిమితి అతిక్రమించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మందమర్రి సిఐ రమేష్, ఎస్ఐ నరేష్, కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణన విధుల్లో సీనియారిటీ పాటించాలి

సోన్ తహసీల్దార్‌కు ఉపాధ్యాయ సంఘాల విన్నపం

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** త్వరలో ప్రారంభం కానున్న తొలిదశ జనగణన (సెన్సెస్)హౌస్ లిస్టింగ్ సర్వేలో ఉపాధ్యాయులకు విధులు కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోన్ మండల తహసీల్దార్ కె.మల్లేష్ రెడ్డిని కలిసి బుధవారం వినతపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ,జనగణన విధులను కేటాయించే సమయంలో సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా,ఎటువంటి పక్షపాతం లేకుండా విధుల కేటాయింపు జరగాలని వారు విజ్ఞప్తి చేశారు.గణన ప్రక్రియ విజయవంతం కావడానికి ఉపాధ్యాయ లోకం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని,అయితే కేటాయింపుల్లో పారదర్శకత పాటించాలని వారు స్పష్టం చేశారు.

## బాసర ఆర్జీయూకేటీ డిఎస్పీగా పి.సాయి కిరణ్

**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మల్ జిల్లాలోని బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్జీయూకేటీ) నూతన డీఎస్పీగా పి.సాయి కిరణ్,ఐపీఎస్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో పాటు నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యాలయం జారీ చేసిన మెమోరాండం మేరకు ఆయన ఈ బాధ్యతలను చేపట్టారు.ప్రస్తుతం బైంసా ఎస్‌డిపిఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న సాయి కిరణ్,ఇప్పుడు యూనివర్సిటీ భద్రతా విభాగం పర్యవేక్షకుడిగా అదనపు బాధ్యతలను స్వీకరించడం గమనార్హం. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రాంగణంలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.విద్యార్థులు,బోధన,బోధనేతర సిబ్బందికి పూర్తి స్థాయిలో భద్రతా భావాన్ని కల్పించడమే తమ ప్రాథమిక విధి అని పేర్కొన్నారు.యూనివర్సిటీ పరిపాలనా విభాగంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, క్యాంపస్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విధులను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ క్రమంలో పోలీస్ శాఖకు యూనివర్సిటీ యాజమాన్యం,విద్యార్థులు,సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సంఘం నూతన కమిటీ



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి పట్టణ ఆర్ఎంపి, పిఎంపి అనుభవ వైద్యుల సంఘం ఎన్నికలు బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా గోనె గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి సాంబమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగింది. సంఘ సభ్యుల ఏకగ్రీవ మద్దతుతో నాయకత్వాన్ని ఎంపిక చేయడం విశేషం. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గోనె గోవర్ధన్ మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ అనుభవ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వైద్యుల హక్కుల సాధనకు సంఘం నిరంతరం పోరాడుతుందని ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల శ్రీనివాస్, చింతల పోశం, మంద తిరుమల రెడ్డి, గాజుల శంకర్, ఏ లక్ష్మణ్, జి సత్యం శ్రీనివాస్, రాజు దాము, గోనె శ్రీనివాస్, విజయ్ శర్మ, మతీన్ ఖాన్ పాల్గొన్నారు.

## తై బజార్ సంత ద్వారా పట్టణానికి ఆదాయం

మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



**ప్రజాపక్షం/మందమర్రి :** తై బజార్ సంత నిర్వహణ ద్వారా పట్టణానికి ఆదాయం పెరగడంతో పాటు స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. మందమర్రి పట్టణానికి 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తై బజార్ రోజువారీ సంత నిర్వహణ హక్కుల బహిరంగ వేలం బుధవారం ఉత్సాహభరితంగా జరిగింది. కమిషనర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించిన ఈ వేలంలో స్థానిక వ్యాపారులు చురుకుగా పాల్గొన్నారు. పోటీ తారాస్థాయికి చేరిన ఈ వేలంలో తుంగపిండి విజయ్ కుమార్ అత్యధికంగా రూ.4,78,900 పాడి నిర్వహణ హక్కులను సొంతం చేసుకున్నారు. సంతను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని వేలం విజేతకు కమిషనర్ సూచించారు. ఈ వేలంలో డి. తిరుపతి, ఎండి. సలామొద్దీన్, ఆడెపు వేణు, కనుకుంట్ల సుదర్శన్ పాల్గొన్నారు. వేలం ప్రక్రియను రెవెన్యూ ఆఫీసర్ పి. క్రిష్ణ ప్రసాద్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఈ. వసంత్, సిస్టమ్ మేనేజర్ ఎ. శిరీష్ పర్యవేక్షించారు.

## ఫిన్లాండ్ పర్యటనకు కమలాకర్ ఎంపిక



**ప్రజాపక్షం/జన్నారం :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటనకు జన్నారం మండల కిష్టాపూర్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్ ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 28 మంది ఉపాధ్యాయులలో కమలాకర్ ఒకరు కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, ఉపాధ్యాయ బృందం బుధవారం ఆయనను ఘనంగా అభినందించారు. ఏప్రిల్ 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఫిన్లాండ్ దేశంలో పర్యటించనున్న కమలాకర్ అక్కడి అత్యుత్తమ బోధన విధానాలను పరిశీలించి మన విద్యార్థులకు ఉపయోగపడేలా అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్పర్సన్ మంగలు కమలాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాడి మురళి, గోవర్ధన చారి, కొట్టె రాజన్న, బుచ్చి లింగయ్య, బి. ప్రకాష్, నగేష్, మణెమ్మ, జ్యోతి శీల, అశోక్, నరహరి శర్మ, వాసు, కాంతయ్య, శ్రీనివాస్, రజిత రాణి, సుస్మిత, అజీమ్, స్వప్న, శేఖర్, అశోక్, చంద్రకళ పాల్గొన్నారు.



## పంచాయతీకి రెగ్యులర్ ఇఒను నియమించాలి

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలంలోని పోనకల్ మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఇఒను నియమించాలని కోరుతూ 11వ వార్డు సభ్యుడు ముదుగు ప్రవీణ్ జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోనకల్ పంచాయతీలో ప్రస్తుతం రెగ్యులర్ ఇఒ లేకపోవడంతో పాలనాపరమైన పనులు సక్రమంగా నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగేందుకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని కోరారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ముదుగు ప్రవీణ్ విన్నవించారు.



## ఉపాధి హామీ పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/వాంకిడి :** మండలంలోని ఖమన గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం గ్రామ సర్పంచ్ గేడం సునీత, ఉపసర్పంచ్ లోబడే లాహుకుమార్ ప్రారంభించారు. గ్రామ ప్రజల సమక్షంలో పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనుల్లో పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా గ్రామంలో నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా రహదారులు, కాలువలు, నీటి వనరుల అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా శాశ్వత ప్రయోజనం కలుగుతుందని ఉపసర్పంచ్ లోబడే లాహుకుమార్ పేర్కొన్నారు. పనుల నాణ్యతను కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంగీత, మెస్రం విశ్వేశ్వర్, భీము, ఫీల్డ్ అసిస్టెంట్ దాస్, గ్రామ కార్యదర్శి పోశం, శేఖర్, విజయ్, పుష్పలత పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలంలోని కోమటిగూడ గ్రామ పంచాయతీలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కోవా మోతిరం, ఉపసర్పంచ్ కోట్రంగే విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతుల ఆర్థిక స్థితికి ఎంతో ముఖ్యమని, గాలికుంటు వంటి వ్యాధుల నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించడం ద్వారా పశువులకు సోకే ప్రమాదకర వ్యాధులను పూర్తిగా నివారించవచ్చని డాక్టర్ శరణ్య తెలిపారు. పశువులను సమయానికి పరీక్షించి అవసరమైన వైద్య సేవలు అందించడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, దుర్గం నరేష్, వినోద్, మెస్రం లాలాజీ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై శిక్షణ

బిఎల్ఓల గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై బూత్ లెవల్ అధికారులకు బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో శిక్షణ నిర్వహించారు. అయితే శిక్షణ కార్యక్రమానికి పలువురు బీఎల్ఓలు హాజరు కాకపోవడాన్ని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎంతో కీలకమైన శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా పరిగణించారు. గైర్హాజరైన బీఎల్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బాధ్యులపై తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తరహా నిర్లక్ష్యం కారణంగానే ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో అర్బన్ నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉందని, బీఎల్ఓలు శిక్షణకు గైర్హాజరైతే మీరేం చేస్తున్నారంటూ సూపర్‌వైజర్లపై కూడా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే ముకుమ్మడి సస్పెన్షన్‌కు కూడా వెనుకాడేది లేదని బీఎల్ఓలుగా వ్యవహరిస్తున్న మెప్మా ఆర్‌పిలు అంగన్‌వాడీ సిబ్బంది వార్డు ఆఫీసర్లకు స్పష్టమైన హెచ్చరికలు చేశారు. కాగా బీఎల్ఓలు నిర్వర్తించాల్సిన విధులు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టాల్సిన చర్యలు ఎన్యుమరేషన్ ఫారం నింపాల్సిన విధానం, క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై మాస్టర్ ట్రేనర్లు జ్ఞానేశ్వర్, సంతోష్‌కుమార్‌లు అవగాహన కల్పించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ల సహకారంతో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బంధీగా నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ రవీంద్రసాగర్, ఎన్నిక విభాగం పర్యవేక్షకులు బాలరాజు, సౌత్, నార్త్ తహసీల్దార్లు శ్రీధర్, విజయ్ కాంత్ పాల్గొన్నారు.



## ఆర్అండ్‌బి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల్ పట్టణంలోని వేల్పూర్ రోడ్డులో డబుల్ రోడ్డు, సెంట్ డివైడర్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరే నాగమణి స్వామి ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించి మాట్లాడారు .ఆర్అండ్‌బి నిధుల నుండి 8 కోట్లు మంజూరయ్యాయని దీంతో వేల్పూర్ రోడ్డులోని శివ సాయి హాస్పిటల్ నుండి కమాన్ వరకు నంది గల్లీలోని పోచమ్మ ఆలయం నుండి బైపాస్ రోడ్డు వరకు బడాభీమ్‌గల్ రోడ్డులో సుభాష్‌నగర్ చౌరస్తా నుండి బైపాస్ రోడ్డు వరకు కిలోమీటర్ మేర డబుల్ రోడ్డు నిర్మాణం సెంటర్ డివైడింగ్ నిర్మాణ పనులు చేపట్టం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాల్కొండ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నర్సయ్య, అనంతరావు, సురేందర్, నాగేంద్రబాబు, సందీప్, సురేష్, సంగ్యానాయక్, దినేష్, శ్యామ్‌రాజ్ పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పోచంపల్లి విద్యార్థులు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఇటీవల విడుదలైన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో వేల్పూర్ మండలంలోని పోచంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సాయికిరణ్, రిషింద్ర, నిశ్వంత్, లిఖిత విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో పాల్గొని సీట్లు పొందటం పట్ల ప్రధానోపాధ్యాయులు లింబగిరి స్వామి ఉపాధ్యాయులు స్రవంతి, మహేందర్ విద్యార్థులను అభినందించారు. వీరితో పాటు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీరామ నవమి శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

ఎస్పీ డా.జి.జానకి షర్మిల

డ్రోన్ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ

సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పహారా..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలో శ్రీరామ నవమి వేడుకలు,శోభాయత్రలను అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్ తెలిపారు.బుధవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో ఆమె జూమ్ మీటింగ్ ద్వారా బందోబస్తు ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. శోభాయాత్రల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా సమస్యాత్మక,సున్నితమైన ప్రాంతాలను గుర్తించి,అక్కడ ప్రత్యేక పహారా ఏర్పాటు చేయాలని సూచించారు.శోభాయాత్ర సాగే మార్గాల్లో సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఎస్పీ స్పష్టం చేశారు.ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,ముందస్తుగా రూట్ మ్యాప్‌లను ఖరారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఆయా ప్రాంతాల్లో రూట్ మార్చ్‌లు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు,అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలి

తహసీల్దార్ దత్తాత్రి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన త్వరలోనే ప్రారంభం కానుందని, ఇందులో ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ప్రక్రియను మన రాష్ట్రంలో ఏప్రిల్ నుంచి చేపట్టనున్నారని ఇందుకు గాను ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు ఎడపల్లి మండలంలోని బిఎల్ఓలకు సర్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, క్షేత్ర స్థాయి మ్యాపింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. సాధారణ ఓటర్ల సవరణలా కాకుండా ఎస్ఐఆర్‌లో బిఎల్‌వోలు నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లాలని, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలసవెళ్లిన వారి వివరాలను జాబితా నుంచి తొలగించాలన్నారు. అలాగే 18ఏళ్లు నిండిన యువతకు కొత్తగా ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఆత్మహత్యలు అపాలి

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ హైదర్ పిలుపు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరిని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండించింది.నిరుద్యోగుల ఆత్మహత్యలను నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శిస్తు,తక్షణమే 2 లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ హైదర్ మాట్లాడుతూ,ఎన్నికల సమయలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తూ నిరుదోగ్యలు జీవితాలతో అడుకుంటోందని మండిపడ్డారు.మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన మాటను ప్రభుత్వం ఎందుకు తప్పిందో సమాధానం,చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.నిరుద్యోగులు ఏళ్ల తరబడి ఎదరుచూస్తున్న అధికారిక జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలని,అలాగే ఉపాధాయయ పోస్టుల భర్తీ కోసం వేలాది మంది అభ్యర్థులు నిరీక్షిస్తున్న తరుణంలో మెగా డీఎస్సీ నోటిఫికెషన్ ఎప్పుడు ఇస్తారో స్పష్టం చేయాలని కోరారు.నిరుద్యోగల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న జీవో 29,జీవో 46లను వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని తమ నిరసన తెలియజేశారు.

## తమ్ముడు జైలుకు వెళ్లాడని అన్న ఆత్మహత్య

కుర్నాపల్లిలో విషాదం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** తన తమ్ముడు కేసులో ఇరుక్కొని జైలుకు వెళ్లడంపై తీవ్ర మనస్థానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుర్నాపల్లి గ్రామానికి చెందిన గట్కు సుదర్శన్ కు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు గట్కు సాయి కుమార్, చిన్న కుమారుడు గట్కు శ్రీనివాస్, వీరిద్దరూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. అయితే నాలుగు నెలల క్రితం వర్ని పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసులో చిన్న కుమారుడు శ్రీనివాస్ జైలుకు వెళ్లాడు. తన తమ్ముడు జైలుకు వెళ్లాడని, అతడిని బయటకు తీసుకురాలేకపోతున్నానని సాయి కుమార్ గత కొంతకాలంగా మానసిక వేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో ఈ నెల 20వ తేది సాయి కుమార్ గడ్డి మందు సేవించాడు. మరుసటి రోజు వాంతులు చేసుకుంటున్న సాయి కుమార్‌ను కుటుంబ సభ్యులు నిలదీయగా విషయం బయట పడింది. వెంటనే అతడిని నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మార్చి 23న నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 24న సాయి కుమార్ ప్రాణాలు విడిచాడు. మృతుని పెద్దనాన్న గట్కు చిన్న అబ్బయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎడపల్లి ఎస్సై రమ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చేతికి అందొచ్చిన కొడుకు మృతి చెందడంతో కుర్నాపల్లి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.



## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా రజిత యాదవ్ నియామకం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షురాలిగా ఎడపల్లి మండలానికి చెందిన మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ రజిత యాదవ్ ఎల్లయ్య యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ముఖ్య సలహాదారు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఆమె తన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రజిత యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా, మండల స్థాయి నాయకులకు, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలియచేశారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాధా కిషన్ గౌడ్, ఎల్లయ్య యాదవ్, కామప్ప, జహీర్, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## శ్రీ రామ నవమికి ఆలయాల ముస్తాబు

ప్రజాపక్షం/ఎడపల్లి : శ్రీ రామ నవమి వేడుకలకు ఎడపల్లి మండలంలోని పలు ఆలయాలను ముస్తాబు చేశారు. సీతారాముల కల్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ మంగళవాయిద్యాల చప్పుళ్లతో శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలో శ్రీ రామ మఠంలో వంశజుల ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే ఏఆర్పీ క్యాంప్, పోచారం, జైతాపూర్ గ్రామాల్లోని శ్రీ సీతారాముల ఆలయాలు అందంగా రంగులతో, లైట్‌లతో తీర్చిదిద్దారు. అలాగే సారంగపూర్ ఎన్సీవి స్నేఫ్ శ్రీ కోదండ రామాలయంలో రామ నవమి, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించేందుకు నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి గాను భక్తులు విరాళాలు అందచేస్తున్నారు.



## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

పశువైద్యాధికారి కళ్యాణి

**ప్రజాపక్షం/ముత్తారం :** రైతులు తమ పశువులకు అంటు వ్యాధులు సోకకుండా ఉండేందుకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే టీకాలను వేయించాలని సర్పంచ్ పెగడ తిరుమల కుమార్,పశు వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి అన్నారు. బుధవారం ముత్తారం మండలం కేషనపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను స్థానిక సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ తో కలిసి పశువులకు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్, పశు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రమేష్, శ్రీకాంత్,గోపాల మిత్ర సారయ్య, సుధాకర్‌తో పాటు స్థానిక నాయకులు, రైతులు పశుపోషకులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు

సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి

**ప్రజాపక్షం/ముత్తారం :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవితకిషన్ తెలిపారు.బుధవారం ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు పేర్కొన్నారు.పైపులైన్ల తనిఖీలు, తాగునీటి పైపులైన్లలో లీకేజీలు లేకుండా నల్లా కనెక్షన్ల ద్వారా క్రమంగా నీరు అందేలా పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.వేసవిలో నీటి వినియోగం పెరుగుతుందని, గ్రామస్తులు తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్,ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు నరెడ్ల రమేష్,దాసరి దామోదర్ గౌడ్, రవళి,కొలిపాక లక్ష్మి, ఎండి కాజా,అంగన్వాడి టీచర్లు రజిత,మధుమతి,జిపిఓ కుమారస్వామి ఉన్నారు.

## ప్లాస్టిక్ రహిత ప్రపంచం - భావితరాలకు బహుమానం

సర్పంచ్ చిలువేరి జ్యోతి-లక్ష్మణ్

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్లాస్టిక్ రహిత ప్రపంచం భావితరాలకు బహుమానం అని సర్పంచ్ చిలువేరి జ్యోతిలక్ష్మణ్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట ప్రభుత్వ పాఠశాలలో వేసవికాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య క్షేమం కోసం ప్లాస్టిక్ రహిత ప్రపంచం భావితరాలకు బహుమానం అనే గొప్ప నినాదంతో సంస్థ ప్రతినిధులు పిఓ ధీరజ్, సూపర్వైజర్ గెల్లు ఓంప్రకాష్,ఫీల్డ్ అసిస్టెంట్ కోటా రాజేశం, నాంపల్లి శరత్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిలను అందివ్వడం జరిగింది. బక్కతట్ల కుమార్ యాదవ్ అధ్యక్షత వహించగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై పొంచి వున్న ప్రమాదం

ప్రధాన రహదారిపై లీకేజీ : పట్టని అధికారులు

**ప్రజాపక్షం/ఎడపల్లి :** అది నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారి. జిల్లా కేంద్రమైన నిజామాబాద్‌ను, బోధన్ పట్టణాన్ని కలిపే ప్రధాన రహదారి. కానీ, అక్కడ ఏర్పడిన ఒకే ఒక్క గుంత ఇప్పుడు ప్రయాణీకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల ఉదాసీనత వెరసి సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారుతున్నాయి.

**పైప్‌లైన్ లీకేజీతో శాపంగా మారిన రోడ్డు...**

ఎడపల్లి మండల పరిధిలోని బాపునగర్ గ్రామ శివారులో గల వాగు బ్రిడ్జి వద్ద గత కొంతకాలంగా నీటి పైప్‌లైన్ లీకేజీ అవుతుంది. నిరంతరాయంగా నీరు రోడ్డుపైకి చేరుతుండటంతో అక్కడ తారు రోడ్డు పూర్తిగా దెబ్బతిని ఒక పెద్ద గుంత ఏర్పడింది. నీరు నిలిచి ఉండటంతో గుంత లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు అందులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.



**ఆస్పత్రి పాలవుతున్న వాహనదారులు...**

ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ మార్గంలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పటి వరకు సాఫీగా సాగు ప్రయాణం ఒక్కసారిగా గుంత రూపంలో ఎదురు కావడంతో వాహనదారులు నియంత్రణ కోల్పోయి కింద పడిపోతున్నారు. పలువురు ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలతో ఆస్పత్రుల పాలవుతున్నా..., సంబంధిత శాఖల అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు..**

విడ్డూరమేమిటంటే.. ఇదే రహదారి గుండా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం తమ వాహనాలతో రాకపోకలు సాగిస్తుంటారు. సామాన్యులు పడుతున్న ఇబ్బందులు వారి కళ్లకు కనబడడం లేదా..? అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే పైప్‌లైన్ లీకేజీని అరికట్టి, ఆ పెద్ద గుంతను పూడ్చాలని, ప్రాణాలు పోకముందే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# సైబర్ నేరగాళ్ల పంజా

ఎడపల్లి మండలంలో ఇద్దరు వ్యక్తులకు భారీగా నగదు టోకరా

**ప్రజాపక్షం/ఎడపల్లి :** టెక్నాలజీ పెరుగుతున్న కొద్ది సైబర్ నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారు. తాజాగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో అమాయక వ్యక్తులు వేల రూపాయలు కోల్పోయారు. వాట్సాప్ హ్యాకింగ్ ఒకరిని ముంచగా, పోగొట్టుకున్న ఫోన్ ద్వారా మరొకరి ఖాతా ఖాళీ అయ్యింది.

**తమ్ముడి పేరుతోఓ వాట్సాప్ మెసేజ్.. రూ.32వేలు మాయం**

జాన్కంపేట గ్రామానికి చెందిన అబ్దుల్ గయాస్ ఉద్దీన్ అనే వ్యక్తికి డిసెంబర్ 5ముంబైలో ఉంటున్న తన తమ్ముడు సలాముద్దీన్ పేరుతో ఒక వాట్సాప్ సందేశం వచ్చింది. తాను ఆపదలో ఉన్నానని, అత్యవసరంగా డబ్బు కావాలని మెస్సెజ్‌లో ఉంది. తమ్ముడు అడుగుతున్నాడని నమ్మిన గయాస్ ఉద్దీన్, తన స్నేహితుడు అబ్దుల్ హమీద్ ఖాతా నుంచి నేరగాడు పంపిన నంబర్‌కు రూ. 32వేలు పంపాడు. డబ్బులు పంపిన తరువాత తమ్ముడికి ఫోన్ చేయగా.. అసలు విషయం బయటపడింది. తన ఫోన్ రెండు రోజుల క్రితమే హ్యాక్ అయ్యిందని, తాను ఎవరినీ డబ్బులు అడగలేదని తమ్ముడు తెలపడంతో తాను మోసపోయాయని గ్రహించిన బాధితుడు లబోదిబోమన్నాడు. ఈ మేరకు నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



**సెల్‌ఫోన్ పోగోట్టుకుంటే.. బ్యాంక్ ఖాతా ఖాళీ**

ఎడపల్లి గ్రామానికి చెందిన ఉప్పు పోశెట్టి అనే రైతు జనవరి 8న నిజామాబాద్ నుంచి వస్తుండగా తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. వెంటనే అతను మొబైల్ షాపుకు వెళ్లి సిమ్ కార్డును బ్లాక్ చేయించాడు. అయితే జనవరి 11న కొత్త ఫోన్ కొనుగోలు చేసి ఫోన్ ఫే అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని బ్యాంకు బ్యాలెన్స్ తనిఖీ చేయగా షాకింగ్ విషయం తెలిసింది. ఫోన్ పోగోట్టుకున్న సమయంలోనే గుర్తు తెలియని వ్యక్తులు అతని బ్యాంక్ ఖాతా నుంచి రూ. 41,430 విత్ డ్రా చేసినట్లు గుర్తించాడు. ఫోన్ లాక్ తీసి లేదా ఇతర మార్గాల ద్వారా నేరగాళ్లు ఈ నగదును కాజేసినట్లు భావిస్తున్నారు. ఈ క్రమంలో బాధితుడు మంగళవారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సోషల్ మీడియాలో ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేసి నిర్ధారించుకోకుండా డబ్బులు పంపొదని, అలాగే ఫోన్ పోగొట్టుకున్నప్పుడు వెంటనే బ్యాంక్ ఖాతాలను కూడా తాత్కలికంగా నిలిపి వేయడం శ్రేయస్కారమని పోలీసులు సూచిస్తున్నారు.

# విద్యకు పునాది ప్రాథమిక పాఠశాల



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.లాల్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన స్థానాలకు ఎదిగినప్పుడే ఉపాధ్యాయులు సంతోషిస్తారన్నారు. విద్యకు పునాది ప్రాథమిక పాఠశాలయేనని, ఇక్కడ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అచ్చంపేట్ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లితండ్రులు, దాతలు, గ్రామస్థులు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. వారి సహకారంతో రెండు తరగతి గదుల పనులను పూర్తి చేసుకుని అన్ని తరగతి గదులకు పెయింటింగ్ వేసుకున్నట్లు చెప్పారు. ఇదంతా కేవలం గ్రామస్థుల సహకారంతో సాధ్యమైందన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అచ్చంపేట్ పాఠశాలకు మండలంలోనే ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, మండలంలో ఎక్కడా లేని విధంగా ఏఎక్స్ఎల్ కంప్యూటర్ ల్యాబ్ సధుపాయం కల్పించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు ఎం.సాయిప్రసాద్‌ను గ్రామస్థులు సన్మానించారు. ఈకార్యక్రమంలో అచ్చంపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రాంరెడ్డి, నిజాంసాగర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం. .వెంకటేశం, అచ్చంపేట్ సర్పంచు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరి బలరాం, సీనియర్ నాయకులు ప్రవీణ్, సీ.హెచ్ రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సలీమాబేగం, వార్డు సభ్యులు సంతోష్, సీఆర్‌పీలు బి.శ్రీధర్‌కుమార్, ఎం.వరలక్ష్మి, ఉపాధ్యాయులు ఎం.సాయిప్రసాద్, ఎం.మౌనిక, డి.సుష్మ, గ్రామపెద్దలు నారాయణ పాల్గొన్నారు.



## వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ చట్టాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్ష/నిజామాబాద్ అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి 25న తీసుకొచ్చిన వాలిడేషన్ ఆఫ్ పెన్సన్ చట్టాన్ని రద్దు చేయాలని, దీనిమూలంగా పాత పెన్సనర్లకు డిఎ, పే రివిజన్ జరగదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటి సెక్రెటరీ జనరల్ కె. రామ్మోహన్‌రావు అన్నారు. బుధవారం ఇన్కమ్‌టాక్స్ ఆఫీస్ నిజామాబాద్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పెన్సనర్ల సంఘు నాయకులు ప్రతాప్ రెడ్డి, హుస్సేన్, బాల దుర్గయ్య, గంగాధర్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు లావు వీరయ్య, చంద్రశేఖర్, డి. లక్ష్మినారాయణ, పుష్పవల్లి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



## ఎడపల్లి తైబజార్ వేలం పాట 8.24లక్షలు

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండల కేంద్రంలోని వారాంతపు సంత తైబజార్‌కు గ్రామ పంచాయతీ కార్యాలయంలోని ఆవరణలో బుధవారం సర్పంచ్ కందగట్ల రాంచందర్, కార్యదర్శి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ మేరకు ఎడపల్లికి చెందిన మనూర్ మోహన్ 8లక్షల 24వేల రూపాయాలకు వేలంపాటలో తైబజార్ ను దక్కించుకున్నాడు. బుధవారం నిర్వహించిన వేలం పాటలో 9మంది కాంట్రాక్టర్లు పోటాపోటీగా వేలం పాటలో పాల్గొనగా 8లక్షల 24వేలకు మనూర్ మోహన్ టెండర్‌ను దక్కించుకున్నారు. ఈ తైబజార్ 12నెలలు మాత్రమే అని సెక్రెటరీ నాగరాజు తెలిపారు. ఉప సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని మాదాపూర్ గ్రామంలో పశువులకు వ్యాపించే ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ (ఎఫ్ఎండి) నివారణ కోసం బుధవారం నిర్వహించిన టీకా కార్యక్రమం విజయవంతమైందన్నారు. మండల వెటర్నరీ వైద్యులు ఉమామసాహెర్ ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేసి మాట్లాడారు. పశువులకు తీవ్రమైన అంటువ్యాధి అయిన ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ నుండి రక్షించేందుకు ఈ టీకాలు వేయటం జరుగుతుందన్నారు. రైతులు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవాలని పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కళ్యాని, గంగాధర్, పుష్ప, సికిందర్, సుధీర్, రైతులు పాల్గొన్నారు.